## క్లుప్తంగా

### వీధి లైట్లు ఏర్పాటు


వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

లింగాపూర్: వారం రోజుల కింద సాక్షిలో 'చిమ్మచీకట్లో గ్రామ వీధులు' అనే కథనానికి మండల అధికారులు, పంచాయతీ సిబ్బంది స్పందించారు. గ్రామాల్లో వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్నారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి విద్యుత్ స్తంభాలకు వీధి లైట్లు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో లింగాపూర్ మండల పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి, కారోబారి విజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాగజ్‌నగర్ రూరల్: పట్టణంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో నెలవారి మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ పట్టణ ఏఈ కమలాకర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రెబ్బెన: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరాఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ఇమ్రాన్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

### ఘనంగా ఆలయ వార్షికోత్సవం


ఆలయంలో జెండా ఆవిష్కరిస్తున్న భక్తులు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని పెద్ద వాగు నది సమీపాన శ్రీపంచముఖ నాగ సుబ్రమణ్యస్వామి ఆలయ 14వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు ఒజ్జల శిరీష్‌శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి పూజ, రుద్రాభిషేకం, ఫల పుష్పాలంకరణ, మంగళహారతి, మహా మంత్రపుష్పం చేపట్టారు. కార్యక్రమంలో నిర్వాహకులు పిన్నా వివేక్, మధు, మురళీగౌడ్, అక్కు విజయ్, లత, భక్తులు పాల్గొన్నారు.

### సోనాపూర్‌లో వైద్య శిబిరం


మాట్లాడుతున్న హెచ్ఈవో రవిదాస్

వాంకిడి: మండలంలోని సోనాపూర్ గ్రామంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. డ్రైడే నిర్వహించి నిల్వ నీటిని తొలగించాలన్నారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్తనమూనాలు సేకరించారు. కార్యక్రమంలో హెచ్ఈవో పెందుర్ రవిదాస్, ఏఎన్ఎం సునంద, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### ఇద్దరు సీఐలు బదిలీ

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాలో ఇద్దరు సీఐలు బదిలీ అయ్యారు. మల్టీజోన్- 1 ఐజీ కార్యాలయంలో పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న కటకం సత్యనారాయణను వాంకిడి సర్కిల్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేస్తూ ఐజీ ఎస్.చంద్రశేఖర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో నిజామాబాద్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పని చేస్తున్న కె.పురుషోత్తంను వాంకిడి సీఐగా బదిలీ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేస్తూ.. ఆయన స్థానంలో సత్యనారాయణను నియమించారు. అలాగే ప్రస్తుతం డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న ఈ.రమేశ్‌ను జైనూర్ సీఐగా బదిలీ చేశారు.

### తహసీల్దార్‌కు సన్మానం

రెబ్బెన: రెబ్బెన తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రామ్మోహన్‌రావును శుక్రవారం మండల బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కుందారపు బాలక్రిష్ణ, ఇగురపు సంజీవ్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ఆదివాసీ జెండా ఎగురవేశారు. కుమురంభీం చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆదివాసీల నృత్యాలు ఆకట్టుకున్నాయి. తరతరాల నుంచి వస్తున్న ఆచారాలను నేటి తరానికి అందించాలని పిలుపునిచ్చారు. – సాక్షి, నెట్‌వర్క్


పెంచికల్‌పేట్: భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఆదివాసీ నాయకులు


దహెగాంలో..


లింగాపూర్‌లో..


సిర్పూర్(టి): నినాదాలు చేస్తున్న నాయకులు

• దహెగాం మండల కేంద్రంలోని అంగడిబజార్ ఏరియాలో ఆదివాసీ నాయకులు ఆదివాసీ జెండా ఎగురవేశారు. ఆదివాసీ హక్కుల సాధన కోసం అందరు పాటుపడాలన్నారు. సాంబయ్య, వెంకటేశ్, రాజలింగు, అంజన్న, సురేశ్, భీమేశ్ పాల్గొన్నారు.

• లింగాపూర్ మండల కేంద్రంతో ఆదివాసీ గ్రామాల్లో ఆదివాసీలు ర్యాలీలు నిర్వహించారు. గ్రామపటేళ్ల ఆధ్వర్యంలో సంప్రదాయ నృత్యాలు చేశారు. కుమురం భీం చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆత్రం అనిల్‌కుమార్, ఆత్రం శేషునారాయణ, మెస్రం గంగు, బాదిరావ్ పాల్గొన్నారు.

• పెంచికల్‌పేట్ మండల వ్యాప్తంగా ఆదివాసీలు జెండా ఎగురవేశారు. జిల్లెడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కుమురంభీం విగ్రహాన్ని ఎస్సై కొమురయ్య, ఆదివాసీ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. నాయకులు సకరాం, అశోక్, మధునయ్య, ఈశ్వరీబాయి, శ్రీనివాస్, సంజీవ్, సుధాకర్, తిరుపతి, సముద్రాల రాజన్న, మధుకర్, వెంకన్న పాల్గొన్నారు.

• తిర్యాణి మండల కేంద్రంలో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పెందుర్ ధర్మ, యశ్వంత్‌రావు, షేకు పాల్గొన్నారు.

• కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని దాడానగర్ చౌరస్తా వద్ద కుమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు, విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. నాయకులు అబ్రహం తాజుద్దీన్, నర్సయ్య, అల్లి రాజయ్య, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

• కౌటాల మండల కేంద్రంలోని కుమురం భీం కమ్యూనిటీ భవనం ఎదుట మన్నెవార్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జెండా ఎగురవేశారు. అంతకుముందు భారీ ర్యాలీ నిర్వహించారు. కుమురం భీం విగ్రహానికి ఆదివాసీ నాయకులు నివాళులర్పించారు. కుమురం మాంతయ్య, కుర్మ రాజు, బుర్స నాగయ్య, గోపాల్, సత్తయ్య, ఎర్రన్న, బాపు పాల్గొన్నారు.

• బెజ్జూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివాసీ జెండాలు ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని కుమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

• జైనూర్ ఆదివాసీ చట్టాలను పకడ్బందీ అమలు చేయాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కనక యాదవరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని రాణి దుర్గావతి, కుమురంభీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. నాయకులు కొడప మన్ను పటేల్, కొడప ప్రకాష్, ఆత్రం భీంరావు, మడావి భీంరావు, కుమ్ర శ్యాంరావు, గేడం నరహరి, మెస్రం రాహుల్ పాల్గొన్నారు.

• సిర్పూర్(టి) మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల ఎదుట ఉన్న కుమురం భీం విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. ఆదివాసీల సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. నాయకులు సిడాం గణపతి, గంట గోపాల్, మారుతి, నగేశ్, తలండి ప్రవీణ్, అజయ్, భీంరావ్ పాల్గొన్నారు.


తిర్యాణి: నివాళులర్పిస్తున్న నాయకులు


కాగజ్‌నగర్ రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు


కౌటాల: ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు


జైనూర్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

### అభివృద్ధి పనులు ప్రారంభం


ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

కాగజ్‌నగర్ రూరల్: పట్టణంలోని ఆదర్శనగర్‌లో పద్మశాలి భవన నిర్మాణ అభివృద్ధి పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ షాహిన్ సుల్తానా ప్రారంభించారు. గత ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఇచ్చిన హామీ ప్రకారం.. నిధులు మంజూరు చేయించారని, రూ. 15 లక్షలతో భవన నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వలీ, వనమాల రాము, మల్లయ్య, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

### బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళి


నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కాగజ్‌నగర్ రూరల్: సీపీఎం అగ్రనేత, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సంతాపంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి సీపీఎం కార్యాలయంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్‌కుమార్, ముంజం శ్రీనివాస్, చాపిలె సాయికృష్ణ, సాయి, రవికుమార్ పాల్గొన్నారు.

### ఆర్ఐకి సన్మానం

సిర్పూర్(టి): సిర్పూర్(టి) మండల ఆర్ఐగా విధులు నిర్వర్తించి బదిలీపై పెంచికల్‌పేట్ మండలానికి వెళ్తున్న జుగాడిరామ్‌ను శుక్రవారం సిర్పూర్(టి) తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను కొనియడారు.

## ముగిసిన 'స్వచ్ఛదనం.. పచ్చదనం'


వాంకిడి: మొక్కలు నాటుతున్న కళాశాల సిబ్బంది


పెంచికల్‌పేట్: మొక్క నాటుతున్న ఎస్సై కొమురయ్య

వాంకిడి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం 'స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంద్రయ్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

లింగాపూర్: కేజీబీవీలో ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సెక్రెటరి రజనీకాంత్, ఏఎస్‌వో సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని ఎస్సై కొమురయ్య అన్నారు. శుక్రవారం కేజీబీవీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఆర్‌వో జమీల్ హైమద్, ఎస్‌వో కవిత, ఎఫ్ఎస్‌వోలు ఆస్మా, జగన్‌మోహన్ పాల్గొన్నారు.

కెరమెరి: చెట్లే అడవికి ఆధారమని తహసీల్దార్ దత్తు ప్రసాద్, ఎంపీడీవో అంజద్‌పాషా అన్నారు. మండలంలోని ధనోరా, కల్లెగాం గ్రామాల్లో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాల్లో పాల్గొని మొక్కలు నాటారు.

బెజ్జూర్: చెట్లతోనే మానవ మనుగడ సాధ్యమని జన వికాస జిల్లా సమైక్య అధ్యక్షురాలు శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని దివ్య జ్యోతి మండల సమైక్యలో బెజ్జూర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్‌లాల్‌తో కలిసి మొక్కలు నాటారు.

కాగజ్‌నగర్ రూరల్: మొక్కలను సంరక్షించే బాధ్యతను ప్రతిఒక్కరూ తీసుకోవాలని ఎఫ్‌డీవో అప్పల కొండ అన్నారు. శుక్రవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఎఫ్ఆర్‌వో దేవదాసు, ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల(కాగజ్‌నగర్) ఆవరణలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

రెబ్బెన: సమగ్ర శిక్ష ఉద్యోగలను రెగ్యులరైజ్ చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గంగాపూర్ కేజీబీవీ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. కనీస వేతనాలు అందించాలని, సమస్యలు పరిష్కరించాలన్నారు. మరణించిన ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోకుండా వీధిపాలు చేయటం సరికాదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. అనంతరం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా హిమబిందు, కోశాధికారిగా రాజేష్, ఉపాధ్యక్షులుగా పుష్పలత, సహాయ కార్యదర్శిగా తిరుపతి, మీడియా ప్రతినిధిగా మహేశ్వర్, అధికార ప్రతినిధిగా పద్మ, గౌరవ అధ్యక్షుడిగా మిట్ట దేవేందర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


ఎన్నికైన సభ్యులు

### తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్: తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలని సబ్‌డివిజన్ అధికారి సతీష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉల్లిపిట్టలో అవగాహన కల్పించారు. తపాలా జీవిత భీమా, ఆర్‌పీఎల్‌ఐ, ప్రమాద భీమా గురించి వివరించారు. కార్యక్రమంలో తపాలా సిబ్బంది గణేష్, గులాబ్, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కెరమెరి: మండలంలోని ధనోరా (కొలాంగూడ) గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ఆసిఫాబాద్ నుంచి కెరమెరి వస్తున్న బాబేఝరి గ్రామానికి చెందిన మాక్స్ మహారాష్ట్ర నుంచి కెరమెరి మీదుగా ఆసిఫాబాద్ వెళ్తున్న పాటన్‌కు చెందిన ద్విచక్రవాహదారుడిని ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

### ఆదివాసీ సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లాలోని ఆదివాసీ తెగలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, అధికారులకు ఆదివాసీ సంఘాల నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో గిరిజన సంక్షేమ పాఠశాలలను కూడా చేర్చాలన్నారు. గిరిజన రైతులకు రైతు రుణమాఫీ, రైతు బీమా అమలు చేయాలన్నారు. గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు, గిరిజన స్టడీ సర్కిల్‌కు నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పోచ్చయ్య, మోతిరాం, అర్జు, కిష్టయ్య, భీము, మాణిక్ రావు, గుణవంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

కెరమెరి/ఆసిఫాబాద్‌రూరల్/లింగాపూర్/దహెగాం/కౌటాల/రెబ్బెన/సిర్పూర్(టి)/జైనూర్/ఆసిఫాబాద్‌అర్బన్: ఆయా మండలాల్లో నాగుల పంచమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, పుట్టల వద్ద పాలు పోశారు. నవధాన్యాలు, పుట్నాలు తయారు చేసి నాగదేవతకు నైవేద్యంగా సమర్పించారు. శ్రావణ శుద్ధ చతుర్థశి సందర్భంగా మహిళలు ఉపవాసాలు చేపట్టారు. నాగమ్మ చల్లంగా చూడు అని మొక్కుకున్నారు. ట్టణంలోని నాగ సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, సోనేరావు దంపతులు పుట్టలో పాలుపోసి పూజలు చేశారు.


లింగాపూర్: పుట్టలో పాలు పోస్తున్న చిన్నారులు


ఆసిఫాబాద్ అర్బన్: పుట్టలో పాలు పోస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి దంపతులు


సిర్పూర్(టి): పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు


రెబ్బెన: పుట్టలో పాలుపోస్తున్న భక్తులు


జైనూర్‌లో..

### టార్పాలిన్లు పంపిణీ

కాగజ్‌నగర్ రూరల్: పట్టణంలోని నిరుపేద దివ్యాంగులకు శుక్రవారం పట్టణ సీఐ తుత్తూరు శంకరయ్య ఆధ్వర్యంలో టార్పాలిన్లు అందజేశారు. వర్షాకాలంలో తమ ఇండ్లు కురుస్తున్నాయని ఆదుకోవాలని దివ్యాంగులు పట్టణ సీఐ శంకరయ్యను కలిసి విన్నవించారు. స్పందించిన సీఐ పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా నిరుపేద దివ్యాంగులకు టార్పాలిన్లు అందజేశారు. ఎస్సైలు మహేందర్, అంజయ్య, రాజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

### చట్టాలపై అవగాహన

కాగజ్‌నగర్ రూరల్: పట్టణంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు, సిబ్బందికి శుక్రవారం కాగజ్‌నగర్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మహిళలు, పిల్లల రక్షణ, భద్రత కోసం షీటీం, భరోసా కేంద్రాలు పని చేస్తున్నాయన్నారు. ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, గుడ్ టచ్ బ్యాడ్‌టచ్, బాల్య వివాహాలు, వరకట్నం చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

### అంతర్రాష్ట్ర రహదారిపై దిగబడిన లారీలు

సిర్పూర్(టి): మండలంలోని వెంకట్రావ్‌పేట్ సమీపంలోని సిర్పూర్(టి), వెంకట్రావ్‌పేట్ అంతర్రాష్ట్ర రహదారిపై శుక్రవారం సాయంత్రం రెండు లారీలు బురదలో దిగబడ్డాయి. దీంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అంతర్రాష్ట్ర రహదారి పూర్తిగా గుంతలు, బురదతో అధ్వానంగా మారగా.. రెండు లారీలు బురదలో కూరుకుపోయాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరారు.


సిర్పూర్(టి), వెంకట్రావ్‌పేట్ అంతర్రాష్ట్ర రహదారిపై బురదలో దిగబడిన లారీలు